జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, మే 09, 2024 పేజీలు : 8



## స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్ల నిర్వహణ

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే -08: భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి మిగతా 2లో..







# కాంగ్రెస్ ను సాఫ్ చేద్దాం

- ట్రిపుల్ ఆర్ సినిమా కలెక్షన్లు దాటిన డబుల్ ఆర్ అవినీతి
- పీ.వి. ని అవమానించిన కాంగ్రెస్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే
- రిజర్వేషన్ల పై కాంగ్రెస్ గందరగోళం సృష్టిస్తుంది
- తెలంగాణను లూటీ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- బీజేపీ నినాదం నేషన్ ఫస్ట్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నినాదం ఫ్యామిలీ ఫస్ట్
- కరీంనగర్ లో బండి సంజయ్ విజయం ఎప్పుడో ఖరారైంది
- రాజన్నను దర్శించుకొని కోడె మొక్కును సమర్పించిన ప్రధాని
- వేములవాడ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

వేములవాడ ,మే 8 ,ప్రజా జ్యోతి: కాంగ్రెస్ ను తెలంగాణాలో సాఫ్ చేద్దామా... రామ మందిరాన్ని రక్షించుకునేందుకు కాంగ్రెస్ ను సాఫ్ చేద్దామా అంటూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం ఇక్కడికి వచ్చానని ప్రధాని మోదీ తెలిపారు. వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. మూడో దశ ఎన్నికల్లో ఇండియా కూటమి మూడో ఫ్యూజ్ పోయిందన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో వేగంగా ముందుకు వెళ్తోందన్నారు. మిగిలిన 4 విడతల్లోనూ బీజేపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను.. గెలిపించేందుకు ప్రజలు మిగతా 2లో..



## రాజన్న క్షేత్రానికి మోడీ కోడె తేలేదు, కోటి ఇవ్వలేదు



- 10 ఏళ్ల కాలంలో మోడీకి వేములవాడ ఎందుకు గుర్తుకు రాలేదు
- ఉత్తర కాశీకి 5 వేల కొట్లు కేటాయించారు.. దక్షిణ కాశీకి రూపాయి ఇవ్వలేదు
- బండి సంజయ్ రాజన్న ఆలయానికి ఒక్క రూపాయి నిధులు తెలేదు
- బండి సంజయ్ గెలుస్తాననే నమ్మకం లేకే మోడిని తెప్పించాడు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అలయంకు 20 కోట్లు మంజూరు చేసాం
- బీఆరెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపినట్లే..లోకసభ ఎన్నికల్లో బీజేపీని పంపించాలి
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావును గెలిపించాలి
- వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

2లో..



## కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

- కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్
- తంగల్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, నేరెళ్లలోని కొనుగోలు కేంద్రాల పరిశీలన

రాజన్న సిరిసిల్ల, మే 9, (ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. తంగల్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, నేరెళ్ల లోని కొనుగోలు మిగతా 2లో..



## కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

కేంద్రాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం పరిశీలించారు. ముందుగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అంకిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి డబ్బులు పొందిన రైతుతో కొనుగోలు కేంద్రం నిర్వాహకుడి ద్వారా కమిషనర్ ఫోన్ చేయించి స్వయంగా మాట్లాడారు. డబ్బులు ఎన్ని రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో పడ్డాయని, ఏమైనా ఇబ్బందులు ఎదురు అయ్యాయా అడిగి తెలుసుకోగా, ఎలాంటి ఇబ్బందులు కాలేదని సదరు రైతు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం ధాన్యం సేకరణ రిజిస్టర్లు పరిశీలించి కమిషనర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు తమ ధాన్యం కింద, దానిపైన టార్పాలిన్ పెట్టాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల సంఖ్య పెంచాలని, ఈ మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వెంట వెంటనే పడేలా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఏపీఓ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లు



మొదటిపేజీ తరువాయి..

ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్డ్ యూనిట్ లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్ లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సింబల్ లోడింగ్ యూనిట్ లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సంబంధితవివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి అందరి సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తహసిల్దార్ లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్ లు, ఈ.డి.ఎం. కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రానికి మోడీ కోడె తేలేదు, కోటి ఇవ్వలేదు

వేములవాడ, మే 8, (ప్రజాజ్యోతి): ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుని గెలిపించాలని వేములవాడ ప్రజలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం 10 వేల మంది మహిళలతో రాజేందర్ రావుకి స్వాగతం పలికారు. రెండున్నర కిలోమీటర్లు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ వైఫల్యం కొట్టొచ్చినట్టు కొడుతుందని, ప్రధాని వేములవాడకి వచ్చి ఏదో ఇస్తారని అనుకున్నామని, ఆయన ఏమి ఇయ్యకుండానే వెళ్ళిపోయారన్నారు. కేసీఆర్ ఏటా 100 కోట్లు ఇస్తా ఇక్కడే నా పెళ్లి అయిందని, ఆలయ అభివృద్ధికి 500 కోట్లు ఇస్తా అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రితో విటీడీఏ సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. అలయ అభివృద్ధికి 20 కోట్లు మంజూరు చేశారన్నారు. బండి సంజయ్ ప్రసాద్ స్కీమ్ ద్వారా వేములవాడ ఆలయానికి నిధులు తీసుకొస్తారు అనుకున్నామని, కానీ ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. ఇవాళ ప్రధాన మంత్రి వస్తె రాజన్న ఆలయానికి నిధులు ఇస్తారని అషించాం అని, కానీ నిధులు ఇవ్వకుండానే దర్శించుకొని పోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలో వేములవాడ కి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, వేములవాడ పట్టణాల్లో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇస్తామన్నారు. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి,



మృదు స్వభావి, సింగిల్ విండో చైర్మన్ గా చేశారని కొనియాడారు. నాకు ఎమ్మెల్యే గా ఎలా అవకాశం ఇచ్చారో ఎంపి గా రాజేందర్ రావుకి అవకాశం ఇవ్వండని కోరారు. నేను ఎమ్మెల్యే గా, రాజేందర్ రావు ఎంపిగా మేము ఇద్దరం కలిసి జోడేద్దుల లాగా పనిచేస్తాం అన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం అని హామీ ఇచ్చారు. మోడీ 400 సీట్లు అడుగుతున్నారని, రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేయాలని చూస్తున్నారని తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర చేటున్నారన్నారు. రాహుల్ గాంధీ రిజర్వేషన్లు పెంచుతమని పాంచ్ న్యాయ్ లో హామీ ఇచ్చారని, ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ కాగానే రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. మొన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిన విధంగా బీజేపీ నీ ఇంటికి పంపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజన్న క్షేత్రానికి వచ్చిన మోడీ కోడె తేలేదు, కోటి ఇవ్వలేదని, 10 ఏళ్ల కాలంలో వేములవాడ ఎందుకు గుర్తుకు రాలేదని విమర్శించారు. ఉత్తర కాశీకి 5 వేల కొట్లు కేటాయించారని, దక్షిణ కాశీకి రూపాయి ఇవ్వలేదన్నారు. బండి సంజయ్ కి గెలుస్తాననే నమ్మకం లేకనే మోడీనీ తెప్పించాడన్నారు. మంగళ సూత్రం అమ్ముకున్న బండి సంజయ్ కి వేల కొట్లు ఎక్కడికి వచ్చాయని గుర్తు చేశారు. బండి సంజయ్ నీ ఆస్తులపై సిబిఐ విచారణ చేస్తే జైలుకు పోతాడని, బండి సంజయ్ అవినీతి చేశాడు కాబట్టే బీజేపీ రాష్ట్ర అద్యక్షుడి పదవి నుండి తొలగించారన్నారు. ఎంపీగా వేములవాడ రాజన్న గుడికి ఒక్కరూపాయి ఇవ్వలేదన్నారు. మోడీ పర్యటన కేవలం రాజకీయ పర్యటన మాత్రమేనని స్పష్టమైందన్నారు. అద్వానీ నమస్కారం పెడితే మోడీ చూడకుండా పోలేదా అని, సుష్మా స్వరాజ్ కి అన్యాయం జరుగలేదా అని గుర్తు చేశారు. పెపర్ 1 అది శ్రీనివాస్ పాస్ అయ్యాడని, పేపర్ 2 ఎంపీగా రాజేందర్ గెలువాలని కోరారు. ప్రతి అంశం, ప్రతి సమస్యల పై కోట్లాడింది కాంగ్రెస్ పార్టీ, అది శ్రీనివాస్ అన్నారు. రాహుల్ గాంధీనీ ప్రధాని చేయాలని, రాజేందర్ ను గెలిపించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ లను ఎత్తి వేసే ఆలోచనలో బీజేపీ ఉందని, బీజేపీ మళ్ళీ వస్తే రాజ్యాంగంను మార్చే అవకాశం ఉందని అన్నారు.

# కాంగ్రెస్ ను సాఫ్ చేద్దాం

మొదటిపేజీ తరువాయి..

సన్నద్ధమయ్యారన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ విజయం ముందే ఖరారైందన్నారు. కరీంనగర్‌లో ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ బరిలోకి దింపిందన్నారు. ఉదయం10 గంటలకు ఇంత పెద్ద సభ గుజరాత్‌లో కూడా సాధ్యం కాదని మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి కరీంనగర్‌లో ఖాయమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభావం కరీంనగర్‌లో మచ్చుకైనా కనిపించట్లేదన్నారు.

**బీజేపీకి నేషన్ ఫస్ట్ అయితే..**

మీ ఓటు వల్లే ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థికవ్యవస్థగా దేశాన్ని తీర్చిదిద్దా. పదేళ్లలో నా పనితీరు మీరు చూశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. బీజేపీకి నేషన్ ఫస్ట్ అయితే.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఫ్యామిలీ ఫస్ట్. అవి రెండూ ఒక్కటే. ఆ రెండింటినీ అవినీతే కలుపుతోంది. తెలంగాణను కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుంచి కాపాడాలి. వ్యవసాయ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నాం. కుటుంబం వల్ల, కుటుంబం చేత, కుటుంబం కోసం.. నినాదంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయి. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని రెండు పార్టీలు కాలరాశాయి. మాజీ ప్రధాని పీవీని కాంగ్రెస్ పార్టీ అవమానించింది. పీవీ పార్థివదేహాన్ని కాంగ్రెస్ తన ఆఫీస్‌లోకి కూడా అనుమతించలేదు. పీవీకి మా ప్రభుత్వం భారతరత్న ప్రదానం చేసింది. పీవీ కుటుంబంలోని రెండు, మూడు తరాలతో సుదీర్ఘంగా మాట్లాడా. పీవీ గొప్పతనాన్ని తెలుసుకున్నా.





**అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్ ఎంత తీసుకుంది?**

అవినీతి అనేది కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో కనిపించే ఉమ్మడి లక్షణం. కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు బీఆర్ఎస్ చేసింది. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేకపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కాంపై.. చర్యలు తీసుకోవట్లేదు. అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములు. ఆర్ఆర్ ట్యాక్స్ అంటే తెలంగాణలో ప్రతిఒక్కరికీ తెలుసు. వసూళ్లలో ఆర్ఆర్ఆర్ సినిమాను ఆర్ఆర్ ట్యాక్స్ మించిపోయింది. ఆర్ఆర్ఆర్ సినిమా వెయ్యి కోట్లు సాధిస్తే.. ఆర్ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే వెయ్యి కోట్లు దాటేసింది.

ఆర్ఆర్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలి. అంబానీ, అదానీని ఇన్నాళ్లు విమర్శించిన కాంగ్రెస్.. ఇప్పుడు ఆపేసింది. అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్ ఎంత తీసుకుంది? ఈ గుట్టల కొద్దీ డబ్బు గురించి కాంగ్రెస్ సమాధానం చెప్పాలి. హైదరాబాద్‌లో ఎంఐఎంను గెలిపించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పని చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాలు ఓబీసీలకు నష్టం. వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లు లాక్కొని ముస్లింలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అడ్డుపడుతోంది.









## డాక్టర్ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో రోగులకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమం

మెట్ పల్లి ప్రతినిధి మే 8 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ కంటి వైద్య నిపుణులు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు సిబ్బందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు, ప్రజలు కంటి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో సంఘం 300 సభ్యుల ఆధ్వర్యంలో టీ జీవన్ రెడ్డిని గెలిపిస్తామని తీర్మాన పత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు షాకీర్ కు అందజేత



మెట్ పల్లి ప్రతినిధి మే 8 ( ప్రజా జ్యోతి ) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు టి జీవన్ రెడ్డికి మద్దతుగా పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల 300 డీజిల్ ఆటో సంఘ అసోసియేషన్ సభ్యులు టీ జీవ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని సంఘ సభ్యులతో పాటు సంఘ సభ్యుల కుటుంబాల సభ్యుల చేత ప్రచారం నిర్వహించి భారీ ఎత్తున గెలిపిస్తామని తీర్మానం చేసి అట్టి తీర్మాన పత్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శాకీర్ కు అందజేశారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కార్మికులకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘ సెక్రటరీ ఖాజాపాషా, మధు మురళి, అనిల్, షఫీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి మే 8 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి టి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని 21, 22వ వార్డులో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జట్టిలింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి తిరుగుతూ టీ. జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయా వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధి జరగాలన్న, సంక్షేమ పథకాలు రావాలన్నా, టి. జీవన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెట్టి లక్ష్మణ్, పుల్లూరు వెంకటేష్ లతోపాటు కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కి బిగ్ షాక్

## 200మంది తో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక

**కాంగ్రెస్ అభివృద్ధి పథకాలు పేదలకు వరం**
**బిఆర్ఎస్ కి రాజీనామా చేసిన బుర్ర రమేష్**
**బీఆర్ఎస్ నిర్వీర్యానికి ఇది సంకేతం**
**నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**

జమ్మికుంట, మే8( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు మాజీ సర్పంచ్ బుర్ర రమేష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి సుమారు 200 మంది కార్యకర్తలతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు..సిరిసేడు లో మాజీ సర్పంచ్ రమేష్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకత్వంపై విసుగు చెంది గత నెల రోజులుగా కార్యకర్తలు, నాయకులు పార్టీలకు రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు..భవిష్యత్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వీర్యం అవుతుందని దానికి సంకేతం సిరిసేడు అని అన్నారు.. సిరిసేడు లో వార్ వన్ సైడ్ అవుతుందని గత చరిత్రను తిరగరాస్తు అత్యధిక ఓట్లతో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా చేరికలు ఉన్నాయని, పెద్ద ఎత్తున పార్టీలో చేరిన గ్రామ శాఖ అధ్యక్షులకు, వార్డు సభ్యులకు, కుల సంఘాల నాయకులకి, మహిళలకి ధన్యవాదాలు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవం, గుర్తింపు ఉంటుందని, పార్టీకి అందించే సేవలను బట్టి భవిష్యత్తులో వారికి మరిన్ని ఉన్నత పదవులు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.. అనంతరం మాజీ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి, యువ నాయకుడు సౌమ్యుడు వొడితల ప్రణవ్ నాయకత్వం లో పనిచేయడం ఆనందంగా ఉందని అన్నారు.. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి సాధారణ పేదవాడి బ్రతికుని మార్చే విధంగా ఉన్నాయని అందుకే బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు.. భవిష్యత్తులో వొడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తూ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు శక్తివంచన లేకుండా పనిచేస్తూ అందరి కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తూ భారీ మెజార్టీని అందిస్తామని నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నేరెళ్ల కుమార స్వామి, కురిమిండ్ల చిరంజీవి, పర్కాల విజయ్, మరిగిద్ద మొగిలి,రెడ్డి సారంగం, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్, మురహరి రాజు, మాజీ వార్డు సభ్యులు మురహరి పూర్ణచందర్,అనగోని మంజుల – రమేష్, ఆలేటి రమేష్, భోగం చంద్రమౌళి, జోడు రజిత– రాజు,భోగం విజయ– రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బీనవేని చిన్న మహిపాల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి గొట్టే శేఖర్ బిజెపి నాయకులు మురహరి యాదగిరి,తిరుపతి,మైనార్టీ నాయకులు రఫీ, హుస్సేన్,గఫూర్,అంకూస్,తాజోద్దీన్,రాజాక్, గౌడ సంఘం నాయకులు నెరెళ్ల కనకయ్య,శ్రీనివాస్,విశ్వనాథం,నవీన్,ఇతర నాయకులు రాజీర్,తిరుపతి,మొగిలి,మండల పూల–జయమూర్తి,శ్రీనివాస్,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.





# కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే – 08: కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు సత్వరమే తరలించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంరక్షించు కునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని,



నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి.**

సుల్తానాబాద్, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు సత్వరమే తరలించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్



ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంరక్షించు కునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్, సిబ్బందిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయకపోవడం శోచనీయం

**ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్**

మెట్ పల్లి ప్రతినిధి మే 8 ( ప్రజా జ్యోతి) :గత మూడు రోజుల క్రితం కోరుట్ల గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ శ్రవణ్ కుమార్ తో పాటు హాస్పిటల్ సిబ్బందిపై దాడి చేసిన వారిని ఏ ఒక్కరిని కూడా అరెస్టు చేయకపోవడంపై ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టణ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్ తో పాటు పలువురు డాక్టర్లు తీవ్రంగా ఖండించారు. డాక్టర్ శ్రవణ్ కుమార్ ను సస్పెండ్ చేయడం పట్ల ఐఎంఏ సభ్యులందరూ ఏకపక్షంగా తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.సస్పెండ్ చేసిన డాక్టర్ శ్రావణ్ కుమార్ ను వెంటనే విధుల్లోకి తీసుకొని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్, సెక్రెటరీ ఆనంద్ బాబు ,డాక్టర్ జాకప్ కిరణ్



,డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ వెంకటరెడ్డి ,డాక్టర్ నిర్మల్ రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ పద్మ ,డాక్టర్ త్రివేణి, డాక్టర్ మానస, మెట్ పల్లి పట్టణడాక్టర్లు, త దిత రులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి

### ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే ప్రతి ఇంటికి లబ్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు ల ఆదేశాల మేరకు బుధవారం మంథని మండలం బిట్టుపల్లి, గద్దలపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి చేర్చి వారి మొకంలో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జనగామ నర్సింగరావు, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సీనియర్ నాయకులు పూదరి సర్వేష్, కిసాన్ సెల్ జిల్లా నాయకులు శశిభూషణ్ కాచే, జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, సింగిల్విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్ల రవి, ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సది, ఆర్ల నారాయణ, యూత్ అధ్యక్షుడు కోరవేన కుమార్, మాజీ సర్పంచ్ రాజ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, నాయకులు ఊట్ల అనిల్, నాగుల రాజయ్య, చంద్రు రాజమల్లు, దొరగొర్ల శ్రీనివాస్, జనగామ సడువలి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కథలాపూర్, మే 8(ప్రజాజ్యోతి): వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కథలాపూర్ మండలం అంబారీపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2009–10 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు బుధవారం అంబారీపేట ఓంకారేశ్వర స్వామి ఆలయం ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఈ మధుర జ్ఞాపకాలను గుర్తుగా ఫొటోలను తీసి తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుంది

### టిపిసిసి డెలిగేటి సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు

మెట్ పల్లి ప్రతినిధి మే 8 ( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధిసాధ్యమవుతుందని టిపిసిసి డెలికేట్ సభ్యుడు కల్వకుంట్ల సుచిత్రరావు అన్నారు బుధవారం ఆయన నివాసంలో కోరుట్ల నియోజకవర్గ మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండల నాయకులతో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయనపాల్గొనిమాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100రోజుల లోపే 500 కు వంట గ్యాస్ సిలెండర్ అలాగే మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ,10లక్షల ఆరోగ్య శ్రీ ఆగస్టు 15లోపు 2లక్షల రైతు రుణమాఫీ, ఒక క్వింటలు వరికి 500 బోనస్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు, ఉపాధి హామీ కూలీలకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరులోవిప్లవాత్మక మార్పులుతీసుకొస్తోందన్నారు.తెలంగాణ ప్రజలను గతంలో కంటే సంతోషంగా ఉంచడమే లక్ష్యమని వారి హృదయాలను గెలుచుకోవడానికి ఇక్కడ కొన్నిసంపూర్ణవిజయవంతమైన పథకాలు ఉన్నాయన్నారు గడప గడపకు తిరుగుతు చేసిన పథకాలు చేయబోయే పథకాలు ను వివరిస్తూ ప్రచారం చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డినిభారీమెజారిటీతోగెలిపించాలని నాయకులకు సూచించారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ,వేములవాడ దేవస్థాన మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, ఉమ్మడి జిల్లా మస్య కార్మిక మాజీ డైరెక్టర్ కల్లెడ గంగాధర్,మెట్ పల్లి పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుతబ్ పాషా,కోరుట్ల అసెంబ్లీ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,రాములు,గోపిడి నరేష్,రెబ్బసమ్మలేష్,అమ్ముల పవన్,కోరే రాజ్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణకి మోడీ చేసిందేమిటి?

### టీజేయస్ చీఫ్ కోదండరాం



మెట్ పల్లి ప్రతినిధి మే 8 ( ప్రజా జ్యోతి) : ప్రత్యేక రాష్ట్రం అవిర్భావం తరువాత తెలంగాణకి ప్రధాని మోడీ చేసిందేమిటని టీజేయస్ చీఫ్ కోదండరాం ప్రశ్నించారు. బుధవారం మెట్ పల్లి పట్టణంలో జరిగిన టీజేయస్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలకు అమలు చేయాల్సిన విభజన హామిల్ని తుంగలో తొక్కరన్నారు. కనీసం వరంగల్ లో ఏర్పాటు చేస్తానన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. స్వామి సోమనాథం కమీషన్ సిఫారసులు అమలు చేయకుండా , రైతువ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వ్యయసాయాన్ని నిర్వీర్యం చేశారన్నారు. రైతుల్ని, పేదల్ని ఆదుకోకుండా ఒక్క ఆదాని ని, అంబానిని కోటీశ్వరులుగా చేస్తే సరిపోదన్నారు. కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహించడం కోసమే ధరల్ని పెంచి పేద, మధ్యతరగతి వ్యాపారులు కనుమరుగెయ్యేలా కుట్ర చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం అందించిన సోనియాగాంధీ కోసం, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల కోసం ప్రస్తుతం ఇండియా కూటమికి టీజేయస్ మద్దతు ఇవ్వడం జరుగుతుందని, తాజా లోక్ సభ ఎన్నికల్లో మన రైతు నాయకుడు జీవన్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. ఈ సదస్సులో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావ్, జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, నాయకులు చింతకుంటా శంకర్, నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్, కంతి రమేష్, పసునూరి శ్రీనివాస్, వన్నెల శశి, తెడ్డు ఆనంద్, జిల్లపల్లి దిలీప్, శనిగారపు అశోక్, మ్యాన సతీష్, రాంపల్లి శ్యామ్, రంజాన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్లారెడ్డిపేట మే 08, ప్రజా జ్యోతి ; ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావు కు చేతు గుర్తు కు. ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోట్లను అభ్యర్థించారు, రాగట్ల పల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్ చల్ల ప్యాకెట్లను పంపించేశారు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ బుడ్డి, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని ఎన్నికల ఎన్నికల కోడ్ తర్వాత తెలంగాణ రాష్ట్ర గౌరవ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ ప్రకారం 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం, గృహజ్యోతి పథకం కింద అర్హులైన మహిళలందరికీ నెల నెల 2500 చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని వారు గుర్తు చేశారు, గత బీఆర్ఎస్ కెసిఆర్ దొరల ప్రభుత్వాన్ని ప్రస్తుత రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన చూసి చేతి గుర్తుకు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, బండ లింగంపల్లి వెంకటాపురం, పధిర , హరిదాస్ నగర్ తిమ్మాపురం, దుమాల తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, రాగట్ల పల్లె లో ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు నేవూరి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

### గ్రామ పంచాయితీ సిబ్బంది, మహిళలకు పంపిణీ

సిరిసిల్ల, మే 8, (ప్రజాజ్యోతి): తంగళ్ళపల్లి మండలం లోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) – రచన ఆధ్వర్యంలో బుధ వార ం తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనిలో గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామంలోని కొంతమంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని, యువతి యువకులతో పాటు గ్రామ పెద్దలతో కేక్ కట్ చేశారు. అనంతరం గడ్డం మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ కాలనీకి అనేకమైన నిధులు ఇచ్చాడన్నారు. అలాగే తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కు, ఈఎస్ఐ హాస్పిటల్, కేంద్ర విశ్వ విద్యాలయేం, కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్స్ తో పాటు అనేకమైన నిధులు ఇచ్చిన ఘనత ఏకైక వ్యక్తి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పొన్నం ప్రభాకర్ పాత్ర కీలకమైనదన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ నరేష్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి వేణు, తంగళ్ళపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గుగ్గిళ్ళ అభినయ్ గౌడ్, తంగాళ్లపల్లి మండల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ ఆడిగొప్పుల రాము, ఇందిరమ్మ కాలని గ్రామ మాజీ వర్డ్ సభ్యులు దూస మహేందర్, గోరింటాల మాధవి రాజమల్లు, కో0పెల్లి శ్యామ్, శ్రీరామ్ అంబదాస్, ఎన్నాం నరేష్, ఎనగందుల శ్రీకాంత్, చిలుక శ్రీనివాస్, అడిగొప్పుల యమున, జంగంపల్లి భాగ్యలక్ష్మి, సంపతి శ్యామల, లగిశెట్టి లక్ష్మి, దికొండ జ్యోతి, శ్రీగద ప్రవళిక, గోవిందు రమ, మంచాల లావణ్య, కస్తూరి లక్ష్మీ, నిహారిక, ఆకువారి అరుణ, తదితరులు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# అమలుకాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ ద్వారానే పేద కుటుంబాలకు న్యాయం**
**పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



సుల్తానాబాద్ మే 8( ప్రజా జ్యోతి) అమలు కానీ హామీలను గుప్పించి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిందని పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అరచేతిలో వైకుంఠం చూపించారని మహిళలకు 2500 ఇస్తామని కళ్యాణ లక్ష్మీ – షాదీ ముబారక్ తులం బంగారం అందిస్తామని చెప్పి తుస్సు మనిపించారని విద్యార్థినిలకు లాప్టాప్ లు స్కూటీలు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు నెలకు 4000 రూపాయలు అందిస్తామని రైతు రుణమాఫీ రెండు లక్షల రుణం అందిస్తామంటూ రైతులకు బోనస్ చెల్లిస్తామని అనేక వాగ్దానాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని కళ్యాణ లక్ష్మీ – షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు ప్రతి ఒక్క పథకాన్ని ఎత్తివేసి పాలన కొనసాగిస్తున్నారని ప్రతిపక్షంగా ఉండి ప్రశ్నిస్తే గుడ్లు పీకుదాం పేగులు మెడలేసుకుంటాం అంటూ మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కి తగిన విధంగా ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలన్నారు ప్రపంచ దేశాలు మెచ్చుకునే స్థాయికి మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గారు రాష్ట్రాన్ని తీసుకువెళ్లి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించారన్నారు పెన్షన్లు 4000 ఇస్తామని చెప్పి పెన్షన్ అందించిన దాఖలాలు లేవని కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో 7500 కోట్ల రూపాయలను అందించేందుకు సిద్ధంగా ఉంచితే అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు అధికారం చేపట్టి బినామీ కాంట్రాక్టర్లకు అందించారని ఎద్దేవ చేశారు తిరిగి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందాలంటే బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించి ఢిల్లీలో తెలంగాణ వాదాన్ని వినిపించాలని కోరారు మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించేందుకు బస్సు యాత్ర చేపడితే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మంగళహారతులు బూడిది గుమ్మడికాయలతో స్వాగతిస్తూ తిరిగి కేసీఆర్ నాయకత్వమే కావాలని ముక్తకంఠంతో నినాదిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని కోరుకోలేదన్నారు. గతంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని అప్పుడు సంక్షేమ పథకాలు అమలుపరిచిన దాఖలాలు లేవని ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అయినా అమలు పరచారా అని అన్నారు ప్రజలు నిరాశ, నిస్పృహలతో ఎటువంటి సంక్షేమంలేక వారి జీవితాలలో చీకటి అలుముకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 14 ఏళ్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.రాష్ట్రంలో రైతాంగం సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.వృద్ధులకు, వికలాంగులకు రూ. 4 వేల పెన్షన్, వితంతువులకు రూ. 2 వేల పెన్షన్, నిరుపేద ఆడపడుచుల పెళ్లిళ్లకు రూ.1,00,116 లు, దళితుల సంక్షేమం కోసం దళిత బంధు తదితర పథకాలను ప్రవేశ పెట్టి అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసిఆర్ కృషి చేశారన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెన్షన్ రూ.4000, రైతుబంధు రూ.15000, ప్రతి ఆడపడుచుకు రూ.2500, క్వింటాల్ కు బోనస్ రూ.500, రూ.500 లకే గ్యాస్ కనెక్షన్ లాంటి హామీలను 100 రోజుల్లోనే అమలు చేస్తామని మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ చేయలేదన్నారు. దొంగ మాటలతో.. దొంగ హామీలతో అమాయక ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ఆరోపించారు.ఉపాధి హామీ కార్మికుల సంక్షేమం కోసం కొప్పుల ఈశ్వర్ ఎప్పుడు మీ వెంటే ఉండి కృషి చేస్తారన్నారు ఇటీవలికాలంలో రైతాంగం పంట నష్టపోయినప్పుడు రైతుకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు కేసిఆర్ బస్సు యాత్రకు వచ్చిన విశేష స్పందనతోనే కాంగ్రెస్ ప్రభుత్వం 20 లక్షల ఎకరాలకు గాను 15 వేల ఎకరాలకు, ఎకరాకు రూ.10 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాదం మేరకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ బరిలో ఉన్నానని ఈ నెల 13 న.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కొప్పుల ఈశ్వర్ గెలిచినప్పుడే ప్రజా సమస్యలను పార్లమెంటులో ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు.ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మి మోసపోకుండా...కారు గుర్తుకు ఓటు వేసి, దొంగ హామీల కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆదరించి అభిమానించే నాయకులకు అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు రానున్న రోజుల్లో కార్యకర్తలకు ప్రజలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీ ఒకటేనని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ రావు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల రామారావు జూపల్లి సందీప్ రావు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ పారుపల్లి గుణపతి బోయిని రాజమల్లయ్య గొట్టం మహేష్ పురం రమణ కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.



## బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యం

**పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించండి**
**బీఎస్పీ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : బహుజన బిడ్డల బతుకులు మారాలంటే బీఎస్పీ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎంపీ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలలో, గడప గపడ తిరుగుతూ బహుజన సమాజ్ పార్టీ లక్ష్యాలను, ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మొగిలయ్య మాట్లాడుతూ...బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పార్టీ పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన కూడా బీజేపీలోకి వెళ్తారన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి తనను గెలిపించి పార్లమెంట్లోని నియోజకవర్గాలను అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని మొగిలయ్య కోరారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు





హుజురాబాద్ / ప్రజా జ్యోతి : హుజూరాబాద్ లో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వద్దూరి విజయకుమార్ ఆధ్వర్యంలో జన్మదిన కేక్ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తూ ప్రజలకు చేరువవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్చాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాలలో టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్, పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, నాయకులు సందమల్ల బాబు, తిప్పారపు సంపత్, నేరెళ్ళ మహేందర్ గౌడ్, దేశిని కోటి. జిల్లెల తిరుపతి రెడ్డి, దుబాసి బాబు. బీఆర్ గౌడ్, రాహుల్, కిరణ్ రెడ్డి, సాజీద్, కోడెం నరసింహం, జంగా అనిల్, పంజాల సతీష్, వెలిచాల నారాయణ. వేముల సదానందం, ముక్క రవితేజ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మాజీ ఎంపీపీ కాంగ్రెస్ లో చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వొడితల ప్రణవ్**



జమ్మికుంట, మే8( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూ ఉండగా హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్,బిజెపి పార్టీలు పూర్తి స్థాయిలో క్లీన్ స్వీప్ అయ్యే పరిస్థితి ఉంది. బుధవారం హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజమల్లుగౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ప్రణవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నేరెళ్ల రాజమల్లు గౌడ్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని మడిపల్లి సర్పంచిగా, ఎంపీటీసీగా, ఎంపీపీగా గత 40 సంవత్సరాల నుంచి రాజకీయంగా ఏదో ఒక పదవిలో ఉంటూ ప్రజాసేవలో ఉన్నాని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు... ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకమల్ల అశోక్, ఎగ్గేటి సదానందం, కాయితా లింగారెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల, మే 9, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణ పరిధిలోని చంద్రంపేటలో బుధవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ ఎంపీగా ఉన్నప్పుడు సిరిసిల్ల ప్రాంతంతో పాటు కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసి, తెలంగాణ రావడానికి ముఖ్య పాత్ర పోషించారని కొనియాడారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా మహిళలు, రాష్ట్ర మహిళలందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారని, కులసంఘాలకు తన సహకారంతో కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని అన్నారు. పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలతో పాటు కరీంనగర్ ముద్దు బిడ్డగా ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నూనె శ్రీనివాస్, మేన సత్యనారాయణ, కోడం నాగభూషణం, తడక వెంకటేశం, ఆడెపు ప్రసాద్, వేముల రాములు, నర్మేట శంకర్, కత్తెరపాక ఎల్లయ్య, ఎర్ర నరసయ్య, తంశెట్టి చందులు ఉన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

**ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు**



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : కాంగ్రెస్ తోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజా శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ను గెలిపించాలని చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ళ మహేందర్ గౌడ్ కోరారు. బుధవారం మండలంలోని చెల్పూర్ పరిధిలోని కుర్మపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు ఓటేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రవేశ పెట్టే యువ న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, శ్రామిక్ న్యాయం, సమానత్వ న్యాయంపై గ్యారంటీలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ...గత పదేళ్ళుగా గ్రామాలలో బీఆర్ఎస్, బీజేపీలు చేసిన అభివృద్ధి ఏమిలేదని, ఎక్కడ చేసిన కాంగ్రెస్ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే కన్పిస్తున్నాయన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట సంపత్, అశోక్, పంజాల అరవింద్, లక్ష్మారెడ్డి, పుల్ల రాధా, కడిపికొండ దేవేందర్, తోకళ్ల మహేష్ రెడ్డి, మొలుగూరి కోరయ్య (జాన్), నేరెళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**జీవన్ రెడ్డి గెలుపు కోసం**

## 16వ వార్డులో ఇంటింటా ప్రచారం

కోరుట్ల టౌన్, మే 8 ( ప్రజాజ్యోతి ) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు బుధవారం కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. మిగిలిన హామీలు కూడా ఎన్నికల తర్వాత కచ్చితంగా అమలు చేస్తారని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేశంలో అందరికి సమన్యాయం జరిగిందని తెలిపారు . పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపి రేవంత్ రెడ్డి ,రాహుల్ గాంధీ లకు బహుమతిగా ఇద్దామని ప్రజలను కోరారు . బిజెపి 10 సంవత్సరాల కాలంలో సామాన్యులకు ఇలాంటి సంక్షేమాన్ని అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు . బడా బాబులకు లక్షలాది కోట్ల రుణమాఫీ మోడీ ప్రభుత్వం చేసిందని అన్నారు . మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపికి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గద్దినేక్కిన్చాలని కోరారు . ఈ ప్రచారంలో చిట్యాల సందీప్, గోరువంతుల సత్తయ్య, ఉయ్యాల శేఖర్, మైస నవీన్, ఉయ్యాల శోభన్ తదితరులు ఉన్నారు.

**మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్**

## నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



జమ్మికుంట, మే8( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షుడు గా సిరిసేడు గ్రామానికి చెందిన అనగోని రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఉపాధ్యక్షులుగా వట్టపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పరకాల వంశీ కృష్ణ,కోశాధికారిగా బోయిని నవీన్,యూనియన్ ఆర్గనైజర్ నేరెళ్ల భాస్కర్ లను ఇల్లందకుంట మండలంలోని ఫోటో వీడియో గ్రాఫర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు అనగోని రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..యూనియన్ అభివృద్ధి కోసం ,యూనియన్ సమస్యలు పరిష్కరం కోసం పాటుపడుతానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండలంలోని ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలి



ఇల్లంతకుంట మే 8 (ప్రజా జ్యోతి) బిజెపి కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని ఎంపిటిసి ఒగ్గు నరసయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల వద్దకు , ముదిరాజులు చేపల వేటకు వెళ్లిన వద్ద వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ సలీం, టౌన్ ప్రెసిడెంట్ కూనబోయిన రఘు అంతగిరి భాస్కర్, దొంతుల శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతోనే బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకి గుణపాఠం చెప్పాలి

**గెలిపించండి షుగర్ ఫ్యాక్టరీని ప్రారంబించి చూపిస్తా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**





మల్లాపూర్ మే05,ప్రజాజ్యోతి: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ఎంపీ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని, అలాగే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వమే షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించిందని వివరించారు.స్వరాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫ్యాక్టరీని మూసివేసిందని ఎద్దేవా చేశారు.షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించే బాధ్యత కాంగ్రెస్ కు మొదటి విడతలో ఉందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల మయంగా మార్చారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన దేయమన్నారు. అలాగే బాదనకుర్తి వంతెన ఇతర నిర్మాణాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని జరిగాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి జువాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సుజీరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలల జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మాజీ జెడ్పిటిసి నాణెం రాజారెడ్డి, నాయకులు బాపురెడ్డి, రాజశేఖర్, రఫీ,శ్రీనివాస్,కోటగిరి ఆనంద్,లక్పత్ రెడ్డి,నూతిపెల్లి రాజం,బండారి రమేష్,జీవన్ రెడ్డి, లక్ష్మారెడ్డి,తిరుపతి ,మల్లయ్య, భూమయ్య,సురేష్,రఘు, చంద్రశేఖర్,లక్ష్మారెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,రాజేందర్,కొంపల్లి రాకేష్,గడ్డ అశోక్,నర్సయ్య,రాజేశం,ప్రతాప్, దేవయ్య,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా జమ్మికుంటలో గడప గడప ప్రచారం



జమ్మికుంట,మే8( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించుటకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట లో ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు కాంగ్రెస్ మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం పైన దృష్టి పెట్టారని, కేంద్రంలో బీజేపీ అవినీతి కార్పోరేట్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజా సంక్షేమ ప్రభుత్వం రావాలని దీని కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకున్నారని దీనికి పెద్ద మొత్తంలో ప్రజలు స్వాగతం తెలిపోయారని అన్నారు...గతంలో బిజెపి ప్రభుత్వం రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని మాట్లాడిన మాటలను నిలబెట్టుకోలేదు పేదల అకౌంట్ లో 15 లక్షల ఇస్తానని మోడీ ఇంతవరకు దాని ఊసే లేదని ఎద్దేవా చేశారు..కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం వస్తుందని బిజెపి కార్పొరేట్ పరిపాలన పోయి కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పరిపాలన వస్తుందని అన్నారు.. కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ గుర్తు హస్తం కు ఓటు వేసి కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరినారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకర రమేష్, సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, పొన్నగంటి మల్లయ్య, సలీం, సాయిని రవి, శ్రీనివాస్, సారంగపాణి,మహిళా అధ్యక్షురాలు రేణుక–శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట కౌన్సిలర్లు పట్టణానికి చెందిన వార్డు అధ్యక్షులు నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పౌరసరఫరాల కమిషనర్ చౌహన్





మల్యాల, మే 8 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం రామన్నపేట ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పౌరసరఫరాల కమీషనర్ డిఎస్ చౌహన్ తనిఖీ చేసి ధాన్యం తేమ శాతం పరిశీలించారు. కమిషనర్ చౌహన్ మాట్లాడుతూ,రైతులు పండించిన వరి ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని,రైతులకు సహకరిస్తామని,భరోసా కల్పిస్తామని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులు భ య ప డా ల్సిన అవసరం లేదని,ప్రతీ గింజను కొంటామని తెలిపారు.ఎండ ఉన్న సమయంలో ధాన్యం తూకం వేసి సంచుల్లో నింపాలని అన్నారు. కల్లాలలో ఉన్న ధాన్యం రైతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.గన్నీ సంచులు,టార్పాలిన్ అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అనంతరం కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు.ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు డబ్బుల చెల్లింపు విషయం రైతుకు ఫోన్ చేసి స్వయంగా మాట్లాడారు. అడిషనల్ కలెక్టర్ రాంబాబు,డిఆర్డిఓ సంపత్ రావు,డీఎస్ఓ వెంకటేశ్వర రావు,డిఎం హతిరాం,డీఏవో వాణి,డీపీఎం విజయభారతి, మల్లేశం,చంద్ర దీపక్,ఏపిఎం రాజయ్య,సెంటర్ ఇంచార్జి గంగరాజం,సీసీ కృష్ణమోహన్,ఏఈఓ ప్రశాంత్,ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి,వివో ఏ లు పుష్ప,లహరి,వివో ఓబిలు,కమిటీ సభ్యులు,ఎస్ ఎస్జి మహిళలు,రైతులు పాలుకొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట మే 7 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పసుల వెంకటి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వినయ్ కుమార్,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్, ఎంపీటీసీ కర్వేద స్వప్న, కర్ణాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు, అమారేందర్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్, ఎస్ సీ సెల్ అధ్యక్షులు రాజేశం,లింగం, యం రాజు, ఒగ్గు మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోజు సంతోష్,పాక్స్ డైరెక్టర్ బద్దం ఎల్లారెడ్డి,నరేష్, జెట్టి మల్లేశం,రాకేజ్, ఉస్మాన్, తిరుపతి,అనిల్,రమేష్, దాసు, నరేందర్ రెడ్డి, కన్నయ్య, రవీందర్ రెడ్డి, మల్లయ్య, మహేందర్ రెడ్డి, శ్రీను, బాబు, సురేందర్, తిరుపతి, చంద్రమౌళి, కొట్టె వెంకన్న,వెంకటేష్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ లో బారి చేరికలు

మంథని, మే (ప్రజా జ్యోతి) : ఐటి, పరిశ్రమల,శాసన సభా వ్యహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో మంథని పట్టణంతో పాటు పలు గ్రామలకు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరగా వారికి శ్రీధర్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుకు చెందిన సుమారు 200 మంది విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు, శివ నాగపురికి (పోచమ్మ వాడ) చెందిన రావుల లింగేశంతో పాటు 100 మంది, ఏగ్లాస్ పూర్, చిల్లపల్లి, రామయ్య పల్లి, ఓదాల, పెద్దంపేట గ్రామాలకు చెందిన 100 మంది, మాదిగ జెఎసి జిల్లా అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సంపత్ కుమార్, కాకర్లపల్లి మాజి ఉప సర్పంచ్ ఇసెంపల్లి మహేందర్, వార్డు సభ్యుడు ఎనగందుల రవి తో పాటు 40 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేరు వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినూత్న ప్రచారంతో దూకుడు పెంచిన వొడితల ప్రణవ్

### రోడ్డు పక్కన ఉన్న షాపు లలో ప్రచారం



జమ్మికుంట,మే8( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం వినూత్న రీతిలో హుజురాబాద్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రచారం దూకుడు పెంచారు.. ప్రచారంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో బస్టాండ్ ప్రాంగణంలో రోడ్డు ఇరువైపులు ఉన్న షాపులలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ హోటల్స్ లో గ్యారేలు, బజ్జీలను, స్వీట్ హౌస్ లలో సమోసలు చేస్తూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేశారు.. బీఆర్ఎస్, బీజేపీ లోపాలు వివరిస్తూ కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు వినూత్నంగా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సామాన్య ప్రజల్లోకి వెళ్లాలా ప్రచారం చేశారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంగిలి రామారావు,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కోడం రజిత– శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నెరేళ్ల కుమారస్వామి,కురిమిండ్ల చిరంజీవి,విజయ్, మాజీ సర్పంచ్ బుర్ర రమేష్,గొట్టే శేఖర్,యాదగిరి, రాజు,సారంగం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా దొంతి సుభాష్



మల్లాపూర్ మే 0 8 , ప్రజా జ్యోతి: మల్లాపూర్ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం–1 సభ్యులు బుధవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొంతి సుభాష్, ఉపాధ్యక్షుడిగా పొలాస రాజన్న, కోశాధికారిగా శ్రీరాముల శ్రీకాంత్, రైటర్ గా తుమ్మనపల్లి శ్రీనివాష్ ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తోడ్పడతామని సంఘ సభ్యుల సూచనల మేరకు సంఘంలో సభ్యుల బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మచ్చుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం

### ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ

ముత్తారం మే ,08 (ప్రజా జ్యోతి) బుధవారం రోజు మండలంలోని మచ్చుపేట గ్రామంలో మంత్రివ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలవాలని ఓటర్లను కోరారు గ్రామం లో ఉపాధి హామీ కార్మికులతో మమేకమై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలపై ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది ఈ సందర్భంగా వారు ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం ఉపాధి హామీ పథకాన్ని దేశంలో



ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం, ఉపాధి కూలీ రోజువారి వేతనం పెంపు ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదు అని తెలిపారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం. ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ముత్తారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యని శివకుమార్.ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్. మాజీ ఎంపీపీ గొర్ల రాజయ్య మాజీ సర్పంచ్ మెడగొని సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్. మాజీ వార్డ్ మెంబర్ దొంతుల రాకేష్. యూత్ అధ్యక్షులు కలవైన దేవరాజ్. బహుగుళ్ల కమిటీ చైర్మన్ దుండ రాజేశం. సీనియర్ నాయకులు. బక్కతట్ల రాము మూర్తి. సిలివేరి లక్ష్మణ్. కిలిశెట్టి తిరుపతి. బగ్గని అవినాష్. బైరి రాజు.పాల్గొన్నారు.

# అకాల వర్షం బాధాకరం నష్టపోయిన రైతులు ఆందోళన వద్దు ఆదుకుంటాం

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 8 అకాల వర్షం చాలా బాధాకరమని నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున కురిసిన అకాల వర్షానికి వరి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసి తడిసిన ధాన్యాన్ని మామిడి తోటలను ఆయన మంగళవారం రోజున పరిశీలించారు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి నష్టపరిహారం నివేదిక ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆయన సూచించారు రైతులు ఆందోళన చెందవద్దని ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి మాజీ సర్పంచులు మాదాసి సతీష్ తుల మనోహర్రావు మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్ ముదిరాజు సంఘం అధ్యక్షుడు రాణవేన శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ



సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు రమేష్ సున్నాయి టెంకం శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

### మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ -దేశిని స్వప్న -కోటి

జమ్మికుంట,మే8( ప్రజా జ్యోతి): తెలంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లో దేశిని స్వప్న –కోటి మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు.. ఈ సందర్భంగా దేశిని స్వప్న –కోటి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా రాజకీయ జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్రం కోసం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు



ప్రభుత్వంలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోషించి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల అందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్ లో కొట్లాడిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని, ఆంధ్ర ఎంపీలు పొన్నం ప్రభాకర్ పై పెప్పర్స్ స్ప్రే చేసినప్పటికీ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ బిల్లు పాస్ అయ్యే విధంగా పోరాడిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం సంపూర్ణంగా ఉండాలని తను రాజకీయంగా అంచలంచెదగా ఎదగాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంగోని వీరన్న,ఎలగందుల స్వరూప– శ్రీహరి, దేశిని రాధా– సదానందం ,పొనగంటి సారంగం,మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మధు రెడ్డి వెంకట్ రెడ్డి,ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జిల్లెల్ల తిరుపతిరెడ్డి,సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు,కాంగ్రెస్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి, దేశిని శ్రీనివాస్,ఉడత వెంకటేష్, ఓజ్జా శ్రీనివాస్సం,కిస సురేష్,కరుణాకర్ రెడ్డి,దేవరాజ్ ,రాజ్ కుమార్, మేడిపల్లి ఓదెలు ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం చాలా బాధాకరం

### నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం.. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 8: కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున ఉదయం మండలంలోని పరిసర ప్రాంతాల ఐకేపీ, సింగిల్ విండో కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షానికి రైతుల పండించిన వడ్లు తడిచి పోవడంతో రైతన్నల ఇబ్బందులు మామిడి తోటల వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అదే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు పండ్ల తోట రైతులకు ఇబ్బందులు లేకుండా వారి పంట నష్టాన్ని నమోదు చేసుకొని నష్ట పరిహారం అందించే



విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు నామమాత్రంగా వచ్చి పంట నష్టాన్ని చూసి పోయే విధంగా కాకుండా మా ప్రభుత్వం లో అధికారులు క్షేత్రస్థాయిలో మా నాయకులతో కలిసి తిరిగి పంట నష్టాన్ని పరిశీలించడం జరుగుతుంది అని అలాగే ఈరోజు మామిడి తోటలు మరియు ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలను పరిశీలించడం జరిగింది. నష్టపోయిన రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులతో పండ్ల తోటలకు సంబందించి జిల్లా అధికారి జ్యోతితో మాట్లాడి పూర్తి స్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ఉండాలని పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన శారదను పరామర్శ

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



ముత్తారం మే, 08 (ప్రజా జ్యోతి) మండలములోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తోడేటి శశి కుమార్ భార్య శారద అనారోగ్యంతో కరీంనగర్ ఓ ప్రైవేటు హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకొనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి అక్కడి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. శారద కుటుంబ సభ్యులతో ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నరు ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ వెంట బైరి రాజు సాదా దేవేందర్ పాల్గొన్నారు.

### కోటి 87 లక్షలకు పైగా నగదు జప్తు,
## కోటి 86 లక్షలకు పైగా విడుదల

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే -08:పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 87 లక్షల 99 వేల 732 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 86 లక్షల 33 వేల 332 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 32 లక్షల 14 వేల 790 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 18 లక్షల 35 వేల 910, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 57 లక్షల 40 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 11 లక్షల 17 వేల 330 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 10 లక్షల 50 వేల 930 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 36 లక్షల 89 వేల 210 రూపాయల నగదు, 4 లక్షల 7 వేల 980 రూపాయల విలువ గల వస్తువులు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 35 లక్షల 89 వేల 210 రూపాయల నగదు, 4 లక్షల 7 వేల 980 రూపాయల విలువ గల సామాగ్రిని పూర్తి స్థాయిలో విడుదల చేశామని అన్నారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా లక్షా 66 వేల 400 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

### చీకోడు గ్రామంలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



ముస్తాబాద్ మే 8(ప్రజాజ్యోతి ) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చీకోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు.అనంతరం రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చీకోడు గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్రావును మెజార్టీతో గెలిపించాలి

**కణమేని చక్రధర్ రెడ్డి**



ముస్తాబాద్ మే 8(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు తెర్లుమద్ది, మద్దికుంట గ్రామాలలో కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో ఇన్చార్జ్ కనమేని చక్రధర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుండం నరసయ్య,జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు ఆయా గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లు చేయాలి

**పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంథని జేఎన్టీయూ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ కొరకు చేయవలసిన ఏర్పాట్లపై పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే -08:లోక్ సభ ఎన్నికల పోలింగ్ నమోదైన ఈవిఎం యంత్రాల తరలింపుకు స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేయాలని, అలాగే కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు.బుధవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర లతో కలిసి పరిశీలించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జెఎన్టియు రామగిరి కళాశాలలో జరుగుతుందని అన్నారు. మే13న పోలింగ్ ముగిసిన తర్వాత పోలైన ఈవీఎం యంత్రాలు రిసెప్షన్ కేంద్రాల నుంచి నేరుగా జేఎన్టీయూ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేరుకుంటాయని అన్నారు. జేఎన్టీయూ కళాశాల లోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం వద్దకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాలను పటిష్ట బందోబస్తుతో తీసుకొని వస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఈవిఎం యంత్రాలను వరుస క్రమంలోభద్రపర్చాలని, అందుకోసం ముందుగానే మార్కింగ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజికి సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ లో వద్ద పటిష్ట భద్రత వ్యవస్థ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద చేయాల్సిన భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు, భారి కేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గది సిద్ధం చేయాలని, అందులో వేగవంతంగా ఉండే అంతర్జాలం, ఇతర అన్ని సదుపాయాలు పరిశీలకులకు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు వి.హనుమ నాయక్, బి.గంగయ్య, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానం





**కలెక్టర్ అనురాగ్ జయంతి**

రాజన్న సిరిసిల్ల, మే 8, (ప్రజాజ్యోతి): ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంల తో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకు రావాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, మాక్ పోలింగ్ ఇతర అంశాలను పరిశీలించాలని వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీవో, ఏఆర్ఓ రాజేశ్వర్, సీపీఓ శ్రీనివాసాచారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున రావు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



### ఇంటింటికీ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

వేములవాడ, మే 8, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో బుధవారం మాజీ మార్కెట్ కమిటీ పీర్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోలీ మమ్మద్ హైమద్, అనిల్, రాకేష్ లు ఉన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు 10వ తేదీ వరకు పెంపు

**రిటర్నింగ్ అధికారి సత్పతి**



కరీంనగర్, మే 8, (ప్రజాజ్యోతి): ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకు నేందుకు ఎన్నికల కమిషన్ మరో రెండు రోజుల గడువు పెంచిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 వ తేదీ వరకు మొదట గడువు ఉండగా, మే 10 వరకు రెండు రోజుల పాటు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. కరీంనగర్ లోని సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# హుజురాబాద్ పట్టణం లో గడప గడప ప్రచారం



- కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
- 6 గ్యారంటీ స్కీములను అందరికీ అందేలా చూస్తానని హామీ
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్

హుజూరాబాద్, మే 8 : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించండి అంటూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు.ప్రణవ్ గారు హుజురాబాద్ పట్టణం మున్సిపల్ పలు వార్డ్ లో ప్రచారం చేశారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గారిని ను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మోడల్ ఈ.వి.యం.చూపిస్తూ నాలుగు నంబర్ మీద వున చేతి గుర్తు పై ఉన్న బటన్ నొక్కి ఓటు వేయండి అంటూ ప్రతి ఇంటికి వెళుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు మీ కుటుంబ సభ్యులు అందరు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హుజురాబాద్ పట్టణ ప్రజలను కోరారు. మధ్యలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ అందించే 6 గ్యారంటీ స్కీములను అందరికీ అందేలా చూస్తానని హామీ ఇస్తున్నాను. రాముడి రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్ , సొల్లు బాబు,పుష్పలత. వడ్లూరి విజయకుమార్, దొంత రమేష్, ఎర్ర రవీందర్, సందమల్ల బాబు, బత్తిని రవీందర్,విక్రమ్ రెడ్డి,శ్రావణ్, కొలిపక శ్రీనివాస్,సందీప్, కొలిపాక శంకర్,సుశీల, విజయలక్ష్మి ,తో పాటు కాంగ్రెస్ ,మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు